క్లుప్తంగా

ట్యాంకర్లతో తాగునీటి సరఫరా



తమ్మినపట్నంలో ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేస్తున్న ప్రజాప్రతినిధులు

చిల్లకూరు : భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలు దెబ్బతినడంతో విద్యుత్ సరఫరా లేదు. దీంతో ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో సర్పంచ్ నెల్లిపూడి సుబ్రమణ్యం క్రిష్ణపట్నం పోర్టు ప్రతినిధులతో మాట్లాడి ట్యాంకర్లను తీసుకుని వచ్చి తమ్మినపట్నం సమీపంలో ఉన్న జిందాల్ సింహపురి యూనిట్ ప్రతినిధుల సహకారంతో ట్యాంకర్లలో తాగునీటిని సరఫరా చేశారు. సర్పంచ్ సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శి గరుడయ్య, స్థానిక వలంటీర్లకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛను పంపిణీ



చిల్లకూరు : నెలబల్లి రెట్టపల్లికి చెందిన మంగళపూరి క్రిష్ణమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ మణి ఆసుపత్రికి వెళ్లి పింఛను మొత్తం అందజేశారు. మందులు కొనుగోలు చేసుకునేందుకు సకాలంలో ఫించన్ నగదు ఇవ్వడంతో క్రిష్ణమ్మ సంతోషం వ్యక్తం చేసింది.

కండలేరులో 13.023 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 13.023 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. వరద కాలువ నుంచి జలాశయానికి 1800 క్యూసెక్కుల నీరు చేరుతోందని తెలిపారు. అలాగే హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరు వాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిజ్‌కు 10 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ప్రకాష్

పెళ్లకూరు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ప్రకాష్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలను శ్రద్ధగా చదివించి మంచి భవిష్యత్ కల్పించాలన్నారు. చిన్న వయసులోనే పెళ్లి చేయడం ద్వారా అనేక సమస్యలు వస్తాయని వివరించారు. బాల్య వివాహాలకు సంబంధించిన చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల నిషేదంపై క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం మునిరాజ, హౌసింగ్ ఏఈ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

రాపూరు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో అప్పాజి తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగన్



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సైదాపురం: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపి సంక్షేమ ప్రదాతగా పేరు పొందారని సర్పంచ్ ముత్తుకూరు వెంకటరత్నమ్మ, వైఎస్సార్‌సీపీ నేత రాజశేఖర్‌నాయుడు, ఎంపీటీసీ నాగరాజు తెలిపారు. వారు గురువారం రామసాగరం సర్పంచ్ అధ్యక్షతన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మీసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పరామర్శ

పెళ్లకూరు: మండలంలోని పెన్నేపల్లి పంచాయతీ సర్పంచ్ కుదిరి లక్ష్మి, ఆమె భర్త కుదిరి చక్రపాణిని గురువారం పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పరామర్శించారు. చక్రపాణి మాతృమూర్తి కుదిరి సంపూర్ణమ్మ(70) మృతి చెందారు. ఈ క్రమంలో వీరకుమార్, బాలసుబ్రమణ్యం, శ్రీనివాసులు, ఆనంద్, సురేంద్ర తదితరులు సర్పంచ్ నివాసానికి వెళ్లి సంపూర్ణమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నీటిలోనే పంటలు



మీజూరు వద్ద రోడ్డుకు గండి పడడంతో ఆగిపోయిన ప్రజలు



సూళ్లూరుపేట: నెర్రికాలువ ప్రవాహంతో దెబ్బతిన్న పంట పొలాలు

సూళ్లూరుపేట: మిచాంగ్ తుపాను సూళ్లూరుపేట నియోజవర్గంపై అత్యధిక ప్రభావం చూపింది. భారీ వర్షానికి తోడు కేవీబీపురం మండలం వద్ద కాళంగి నదిపై నిర్మించిన రిజర్వాయర్ గేట్లు ఎత్తి 38 వేల క్యూసెక్కుల నీటిని కిందకు వదలడంతో సూళ్లూరుపేటతోపాటు కొన్ని గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. పడమటకండ్రిగ, పందలగుంట, కోళ్లమిట్ట, కస్వారెడ్డిపాళెం, కోటపోలూరు, మన్నారుపోలూరు, నాదెళ్లవారికండ్రిగ, మన్నేముత్తేరి, కుదిరి, తిప్పకండ్రిగ, చెరువుకండ్రిగ, గోపాల్‌రెడ్డిపాళెం గ్రామాల్లోని వరిపైర్లు నీట మునిగాయి. కాళంగి నది ప్రవాహానికి చెన్నై-కోల్‌కత్తా ఏషియన్ హైవే రోడ్డు సుమారు కిలోమీటర్ల మేర భారీగా కోతకు గురైంది. నెర్రికాలువ కరకట్ట కోతకు గురి కావడంతో పంట పొలాలపై నీరు ప్రవహిస్తోంది. పడమట కండ్రిగ ప్రాంతంలో వంద ఎకరాల వరకు ముంపులోనే ఉన్నాయి. పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. ఉగ్గుమూడి, సూళ్లూరుపేట చెరువు కట్టలకు గండ్లు పడ్డాయి.

పునరావాస కేంద్రాల్లోనే బాధితులు

పసల పెంచలయ్యనగర్ (వట్రపాళెం)లో ఇంకా నీరు నిలిచి ఉంది. దీంతో బాధితులు పునరావాస కేంద్రాల్లోనే తలదాచుకుంటున్నారు. లోతట్టు ప్రాంతాల్లో వున్న వారికి రూ.2500 నగదు, 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో ఎర్రగడ్డలు అందజేస్తున్నారు.

తీర గ్రామాలకు తెగిన సంబంధాలు

దొరవారిసత్రం : భారీ వర్షాలకు కారికాడు, వేలికాడు, మీజూరు, నాగినేరి తదితర తీర ప్రాంత గ్రామాలకు వెళ్లే రోడ్డు దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఉపాధ్యాయులు రోడ్డు దాటలేక ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో కారికాడు, వేలికాడు, మీజూరు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలు గురువారం మూత పడినట్టు ఎంఈవో కృష్ణయ్య తెలిపారు. తనియాలి వద్ద కాళంగి నదిపై ఉన్న బ్రిడ్జి పైనుంచి నీటి ప్రవాహం తగ్గకపోడంతో తనియాలి, కమ్మకండ్రిగ, బుదూరు, కొత్తకండ్రిగ తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కన్నాకాలువ, పాలకాలువ కారణంగా చవటకండ్రిగ, కట్టువాపల్లి, వెదురుపట్టు, కరటామిడి గ్రామాల ప్రజలకూ ఇబ్బందులు తప్పడం లేదు. దొరవారిసత్రం, అక్కరపాక, మినమనముడి, మేలుపాక గ్రామాల సమీపంలో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జీలు నీటితో నిండిపోయాయి. కల్లూరు, శ్రీధనమల్లి, మొదుగుళపాళెం, బురదముడుగు, తుంగమడుగు, వెదురుపట్టు తదితర గ్రామాల్లో నీరు నిలిచి ఉంది. సుమారు 300 పూరిళ్లు వరద నీటిలోనే ఉన్నాయి.







సూళ్లూరుపేట: కోతకు గురైన చెన్నై-ఏషియన్ హైవే రోడ్డు, ముంపులోనే ఉన్న పడమటకండ్రిగ పొలాలు, కల్లూరులో తగ్గని వరద నీరు

పంటలకు సత్వరం పరిహారం



తిప్పవరప్పాడు వద్ద దెబ్బతిన్న సవక పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు రూరల్ : భారీ వర్షాలతో పంటలు, ఇళ్లు దెబ్బతిన్న వారిని ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. ఆయన గురువారం తిప్పవరప్పాడులో పర్యటించారు. దెబ్బతిన్న సవక, నిమ్మ, మామిడి పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పంట నష్టాన్ని అంచనా వేయించి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన మాట్లాడు తూ కండలేరు డ్యామ్ వద్ద యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ, ఎంపీపీ గురవయ్య, సీతసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బి.శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, నాయకులు కోడూరు మీరారెడ్డి, బత్తిన విజయకుమార్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'బాధితులను ఆదుకుంటాం'



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీయవ్య

సూళ్లూరుపేట రూరల్ : వరద బాధితులను ఆదుకుంటామని ఎమ్మెల్యే కిలివేటి సంజీయవ్య తెలిపారు. ఆయన గురువారం కోటపోలూరు పంచాయతీలోని ముంపునకు గురైన పడమర దళితవాడలో పర్యటించి బాధితులను పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులకు వెంటనే సహాయక చర్యలు చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇళ్లు దెబ్బతిన్న బాధితుల జాబితాను తయారు చేయాలని పేర్కొన్నారు. కోతకు గురైన కోటపోలూరు రోడ్డు నిర్మాణానికి అంచాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో చంద్రముని తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ బాధితులకు దుప్పట్ల పంపిణీ



బాధితులకు దుప్పట్లు, పౌష్టికాహారం అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

గూడూరు రూరల్ : ఎయిడ్స్ బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ఇన్నర్ వీల్ క్లబ్, ఆంధ్ర మహిళా మండలి సభ్యులు తెలిపారు. వారు గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఎయిడ్స్ బాధితుకలు డాక్టర్ సీఆర్‌రెడ్డి ఆరోగ్య సంజీవని కార్యక్రమంలో భాగంగా ప్రగతి సేవా సంస్థ పర్యవేక్షణలో 30 మందికి పౌష్టికాహారం, 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల్లో జీవన ప్రమాణాన్ని పెంపొందించేందుకు డాక్టర్ సీఆర్‌రెడ్డి ఆరోగ్య సంజీవని కార్యక్రమం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు విష్ణువందన, ఆంధ్ర మహిళా మండలి మాజీ అధ్యక్షులు స్నేహలత, దునుర్జ, దామోదర్, వెంకటేశ్వర్లు, ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, కార్యదర్శి చంద్రశేఖర్, శ్రీనివాసులు, రామోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన

కలువాయి: కలువాయి-1 సచివాలయంలో గురువారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్(ఈవీఎం)లో ఓటు ఎలా వేయాలి అనే విషయమై ఓటర్లకు తహసీల్దారు స్వర్ణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ మస్తాన్, వీఆర్‌ఓలు దొరసానమ్మ, కరుణాకర్, అబ్బాస్, సచివాలయ సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సాయమందిస్తాం



సాలికాలనీలో చేనేత మగ్గాలను పరిశీలిస్తున్న డీఓ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ నారాయణ

వెంకటగిరి రూరల్ : వర్షాలకు వెంకటగిరిలో చేనేత మగ్గాల గుంతల్లోకి నీరు చేరడంతో పనులు నిలిచిపోయాయి. కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో జౌళిశాఖ డెవలప్‌మెంట్ అధికారి వెంకటేశ్వర్లు గురువారం కౌన్సిలర్ నారాయణతో కలిసి 4వ వార్డు సాలి కాలనీలో పర్యటించి చేనేత మగ్గాలను పరిశీలించారు. నీరు చేరిన చేనేత మగ్గాలు, నూలు, డ్యామేజ్ అయిన మగ్గాల వివరాలను నమోదు చేసుకున్నారు. నష్టం వివరాలను అధికారులకు సమర్పించి సాయమందిస్తామని డీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య తమ వార్డులోని చేనేత మగ్గాలను పరిశీలించారు.

త్వరితగతిన విద్యుత్ సరఫరా



విద్యుత్ స్తంభాల మరమ్మతు పనులను పరిశీలిస్తున్న శేఖర్

ఓజిలి: విద్యుత్ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్ శేఖర్ తెలిపారు. ఆయన గురువారం ఓజిలిలో భారీ వర్షానికి దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, తీగలు తదితర పనులు చేసేందుకు కడప నుంచి సిబ్బందిని తీసుకు వచ్చామన్నారు. మండలంలోని వజ్జవారిపాళెం, కురుగొండ, ఆర్మేనిపాడు, కర్రబల్లవోలు గ్రామాల్లో త్వరలో విద్యుత్‌ను పునరుద్ధరిస్తామని చెప్పారు. ఏఈ అనీల్‌కుమార్, సిబ్బంది మునిబాబు, రవి, అమీర్‌మస్తాన్ పాల్గొన్నారు.

నేడు అయ్యప్పస్వామి అఖండ జ్యోతి పూజోత్సవం

నాయుడుపేట టౌన్: పట్టణంలోని గాంధీ పార్కు వద్ద శుక్రవారం రాత్రి అయ్యప్ప స్వామి 42వ అఖండ జ్యోతి పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం గణపతి హోమంతో వేడుకలు ప్రారంభమవుతాయి. అనంతరం కలశ ఊరేగింపు, స్వామి వారికి పంచవాయిద్యాలతో పూజలు చేస్తారు. రాత్రి 7 గంటలకు అఖండ జ్యోతి ప్రజ్వలన, అయ్యప్ప స్వామి నగరోత్సవం చేపడతారు. ఈ ఉత్సవానికి తారకప్రభు అయ్యప్పస్వామి సేవా సంఘానికి చెందిన కోటకొండ గంజేంద్ర, చక్రపాణి తదితర గురుస్వాములు 200 కేజీలకు పైగా కర్పూరాన్ని విరాళంగా సేకరించారు. శనివారం మధ్యాహ్నం అన్నదానంతో ఉత్సవం ముగుస్తుంది. గాంధీ పార్కు, గడియారం సెంటర్, శివాలయం తదితర కూడళ్ల వద్ద విద్యుత్ దీపాలంకరణలు ఆకట్టుకుంటున్నాయి.

వరద బాధితులకు తక్షణ సాయం



నాయుడుపేట: అన్నమేడులో బాధితులకు నగదు అందజేస్తున్న ఎంపీపీ ధనలక్ష్మి



సైదాపురం : నగదు, సరుకులు అందజేస్తున్న రవికుమార్

దక్కిలి: వరద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకుందని వైస్ ఎంపీపీ గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం మండలంలోని పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి బియ్యం, నగదు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని మార్లగుంట ఎస్టీ కాలనీలో 27, మాధవయ్యపాళెం, దేవులపల్లిలో 24 కుటుంబాలు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందినట్టు తెలిపారు. వారికి ఒక్కో కుటుంబానికి రూ.2,500 నగదు, 25 కేజీల బియ్యం పంపిణీ చేసినట్టు తెలిపారు. డీటీ హరికృష్ణ, వీఆర్వో నాగేంద్ర, నాయకులు మాధమాల నారాయణరెడ్డి, మామిడి శ్రీనివాసులు, పాలనేత్ర, భక్తవత్సలం, శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

సహాయక చర్యలు ముమ్మరం

సైదాపురం: భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు అధికారులు సత్వరం ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేస్తున్నారు. మండలంలో సుమారు 150 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. ఏఈ బి.శేషాద్రి ఆధ్వర్యంలో సిబ్బంది కొత్త స్తంభాలు ఏర్పాటుచేశారు. ఇదిలా ఉండగా ఎగువ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తును నీరు వస్తుండడంతో కైవల్యానది ఉధృతంగా ప్రవహిస్తోంది. నదీ పరివాహక ప్రాంతాల్లోని పొలాల్లో ఇసుక మేటలు వేస్తున్నాయి.

బాధితులకు నగదు పంపిణీ

సైదాపురం ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులకు గురువారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ ప్రభుత్వం నుంచి వచ్చిన నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. 48 కుటుంబాలకు ఆర్థిక సహాయం అదించామని, మరో 250 కుటుంబాలను గుర్తించి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

దొరవారిసత్రం : వరద బాధితులకు గురువారం అధికారులు ఆర్థిక సాయం అందజేశారు. వీఎంఆర్ నగర్ ప్రాంతంలోని ఎస్టీ కాలనీలోని 22 కుటుంబాలకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులురెడ్డి చేతుల మీదుగా రూ.42 వేలు ఇచ్చారు. మండలంలో 89 కుటుంబాలకు రూ.2.22 లక్షలు మంజూరైనట్టు తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి తెలిపారు. ఆర్ఐ ప్రవీణ్‌రాయల్, వీఆర్వో వెంకటరత్నం, నాయకులు తిరుపాల్, బాబు పాల్గొన్నారు.

బాధితులకు నాయకుల అండ

కోట: మండల కేంద్రమైన కోట పంచాయతీలోని శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ, నార్త్ గిరిజన కాలనీ, కోటమ్మగుడి కాలనీలో వరద బాధితులకు గురువారం ఎంపీటీసీ, వైఎస్సార్ సీపీ జేసీఎస్ కన్వీనర్ మొబీన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు. మొబీన్ మాట్లాడుతూ కాలనీల్లో 25 గుడిసెలు దెబ్బతిన్నట్లు తెలిపారు. వారిని పునరావాస కేంద్రాలకు తరలించి వసతి కల్పించామన్నారు.

బాధితులకు ఆపన్న హస్తం

నాయుడుపేట: నాయుడుపేట మండలంలోని జువ్వలపాలెం పంచాయతీ బట్టివిడత కాలనీకి చెందిన వరద బాధితులకు గురువారం అధికారులు రూ.2500 నగదు, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి, సర్పంచ్ కలపాటి జ్యోతి, వీఆర్‌వో మురళి, భాగ్యమ్మ, సిద్దమ్మ పాల్గొన్నారు.



దక్కిలి: బాధితులకు నగదు, బియ్యం అందజేస్తున్న నాయకులు



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న మొబీన్



దొరవారిసత్రం : నగదు అందజేస్తున్న అధికారులు, నేతలు

దెబ్బతిన్న పంటల పరిశీలన



ఉచ్చూరులో ఇసుక మేటలు వేసిన వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయధికారులు



సైదాపురం: నారుమళ్లను పరిశీలిస్తున్న ఏవో హైమావతి

పెళ్లకూరు: భారీ వర్షాలకు మండలంలోని కానూరు, పెన్నేపల్లి, తాళ్వాయిపాడు, చావలి గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను గురువారం జిల్లా ఉద్యానశాఖ అధికారి పరిశీలించారు. పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరారు. మండల ఉద్యానవన శాఖ అధికారి శారద, శ్రీరాములు పాల్గొన్నారు.

దొరవారిసత్రంలో...

దొరవారిసత్రం : భారీ వర్షాలకు బుదూరు, తనియాలి, ఉచ్చూరు, వెదురుపట్టు, కమ్మకండ్రిగ, ఏకొల్లు, పూలతోట, కల్లూరు, పోలిరెడ్డిపాళెం తదితర గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను ఏవో జ్యోతిమ్మయి, హెచ్‌వో యామిని, వీఏఏలు పరిశీలించారు. పంట నష్టం వివరాలు సేకరించారు.

విత్తనాల సరఫరాకు ప్రతిపాదనలు

చిల్లకూరు : వర్షాలతో వరినారుమళ్లు దెబ్బతిన్న రైతులకు విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు వ్యవసాయశాఖ అధికారిణి గూడూరు భవాని తెలిపారు. ఆమె గురువారం తిమ్మనగారిపాళెం సమీపంలో ఇసుక మేట్లు వేసిన పంట పొలాలను పరిశీలించారు. మండలంలో 250 ఎకరాల్లో నారుమళ్లు దెబ్బతిన్నాయని, ఐదు హెక్టార్లలో ఇసుక మేట్లు వేసినట్టు తెలిపారు. ప్రస్తుతం 150 క్వింటాళ్ల వరి విత్తనం కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు.

సైదాపురంలో..

సైదాపురం: మండలంలోని గిద్దలూరు, కమ్మవారిపల్లి, అనంతమడుగు ప్రాంతాల్లో నీట మునిగిన వరినారుమళ్లను ఏవో హైమావతి పరిశీలించారు. వర్షానికి వరినాట్లు దెబ్బతిని ఉంటే 80 శాతం రాయితీతో వరి విత్తనాలు అందజేస్తామని పేర్కొన్నారు.



పెళ్లకూరు: మిరప పంటను పరిశీలిస్తున్న అధికారులు



ఇసుక మేటలు వేసిన పొలాన్ని చూస్తున్న ఏవో భవాని